సంపుటి : 6
సంచిక : 5
ఆగస్టు : 2006

# రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **అమెరికామెడీ కథలు** చిత్రకారుడు : **బాపు**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

బురదావనం కథ - వంగూరి చిట్టెన్ రాజు ... 12
కథాపీఠం :: క్రికెట్ స్కోర్ - 'కేశవ్' ... 28
రేపటి ఆశాకిరణాలు - తాడికొండ శివకుమార శర్మ ... 38
కథాప్రహేళిక :: దొంగలు - సలీం ... 56
ఈ పాపం ఎవరిది? - నిశాపతి ... 69
స్థితప్రజ్ఞత - వాలి హిరణ్మయీదేవి ... 86

## సీరియల్ రచనలు

కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 32
వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 63
ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 79

## ప్రత్యేక రచన

అల్లసానివారికి పింగళివారి సాయం!
- కణుగుల వేంకటరావు ... 55

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
ముళ్ళకుర్చీలు - ఎలక్ట్రాన్ ... 21
సాహితీవైద్యం - వసుంధర ... 48
కథాప్రహేళిక (146-152) ఫలితాలు ... 73
అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 94
రచనా సమీక్ష ... 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో కథకులు :

**కవనశర్మ; బలభద్రపాత్రుని రమణి; కె.వి. రమణరావు; ఎస్.ఎం.నండూరి; ఎం. సుగుణారావు తదితరులు**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్- 44
ఫోన్: 27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**తె**లుగులో హాస్యరచనలు చేసే వాళ్ళను లెక్కించడానికి రెండు చేతివ్రేళ్ళు ఎక్కువ. మూడు దశాబ్దాల క్రితం అమెరికా వలస వెళ్ళిన శ్రీ వంగూరి చిట్టెన్ రాజుగారు మంచి హాస్య రచయిత అన్నది తెలుగునాట ఎక్కువమందికి తెలియకపోవడానికి ముఖ్యకారణం. ఆయన అక్కడి పత్రికలలోనూ, ఇ-పత్రికలలోనూ రాయడం మాత్రమే! 'రచన'లో 'అమెరికాలక్షేపం' శీర్షికలో అనేక అంశాలను స్పృశిస్తూ రాస్తున్నారు. అవి పూర్తిగా కథలు అనేందుకు వీల్లేదు. చివరాఖరికి ఆయన రాసిన కథల్ని 'అమెరికామెడీ కథలు' పేరిట పుస్తక రూపంలో వెలువరించి జులై నెలలో విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, హైద్రాబాద్‌లలో ఆవిష్కరణోత్సవం జరిపారు. వాటి గుణగణాల్ని ప్రత్యేకించి చెప్పడంకన్నా ఆ పుస్తకానికి వన్నెతెచ్చిన మూడు ముందు మాటల్నించి కొంత... కొంత....

*__ర__సాత్మకమైన కావ్యంగాని, ప్రదర్శనంగాని గుర్తించటం కష్టం కాదు. బాగా ఎండిన కర్రకి నిప్పంటిస్తే భగ్గుమని ఒక్కమాటు ఎలా కర్ర నిండా వ్యాపిస్తుందో రసాత్మకమైన రచన కూడా సహృదయులలో అలా అతి శీఘ్రంగా రసానుభూతి కలిగిస్తుంది. ఈ ఉపోద్ఘాతం అంతా హాస్యరసప్రధానమైన రచనలు సమకూర్చిన 'అమెరికామెడీ కథలు' అనే చిన్న పుస్తకం విలువ పాఠకులకి పరిచయం చెయ్యటానికి మాత్రమే! హాస్యరసానుభూతికి అవకాశం యిచ్చి పాఠకులకి అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగించగలగటమే ఇందులో ఉన్న ఇరవై నాలుగు కథల ప్రధాన లక్షణం.*

**– పెమ్మరాజు వేణుగోపాలరావు**

*__ఇ__వి వట్టి కాలక్షేపపు హాస్యకాలక్షేపాలు కావు. అంతర్జాతీయ ఆధ్యాత్మిక వ్యాపారులైన స్వామీజీలు, సాఫ్ట్‌వేర్ సరసులు, స్టాక్ మార్కెట్ చోదకులు, తెలుగు అతిథి దేవుళ్ళు, తద్బాధితులు – ఒక వైపున; అమెరికా అవతారికలతో పరిణమించి ప్రభలు చిమ్మే పెళ్ళిళ్ళు, క్షవర విన్యాసాలు, వైద్య షేవులు, సాంస్కృతిక సేవలలో మొగమాటాలు, చందాల దందాలు, – ఉద్యోగాల వేటల్లో పరుగులు, ఒగుర్పులు – మరొకవైపున – హాస్యం పరదాల మాటు నుంచి 'కాశీపట్నం చూడరబాబూ' అన్న తీరున చూపిస్తాయీ కథలు –*

**– ఇంద్రగంటి శ్రీకాంతశర్మ**

ఏకుల్లాంటి మేకుల్లాంటి బాకుల్లాంటి
జోకులతో చెం పగలగొట్టేన రాజు
నవ్వించి నా గుండె కొల్లగొట్టేన రాజు
నేను చెప్పేది నవ్వుమీద ఒట్టేన రాజు
అందుకే బాపు గీత రమణ రాత
వేసిపెట్టేన నేడు – జై చిట్టేన రా–రాజు–

బాపు – రమణ – 10.7.06

167 పేజీలున్న ఈ కథాసంపుటి వెల రు. 100/– మాత్రమే! అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలోనూ లభ్యం! తెలుగు సాహిత్యాభిమానులు కొని, చదివి ఆనందాంబుధిలో ఓలలాడగలరని ఆశిస్తూ....

శాయి



**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - (1999)** | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 23. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 26. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 27. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 28. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 29. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 30. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 33. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 34. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 35. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 38. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 44. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 45. | **బంధం** | ఆర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 47. | **అమెరికామెడీ కథలు** | వంగూరి చిట్టెన్ రాజు | . . . | రు. 100-00 | రు. 80-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్‌ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

## బాపు సినిమా ప్రియులకు మనవి!

"బాపు : సినిమాలు" అనే ప్రాజెక్ట్ కోసం అన్ని రకాల మెటీరియల్ సమగ్రంగా సేకరిస్తున్నాము. ఇది బృహత్కార్యమని తెలుసు. కాని అందరి సహాయ సహకారాలతో అసాధ్యము కాదని తలిచాము. ఇప్పటికే బాపుగారి ఆశీర్వాదంతో, సహకారంతో కొంత మెటీరియల్ సేకరించాం. ఇంకా చాలా లభించవలసి ఉంది. క్రింద పేర్కొన్న ఎలాంటి మెటీరియల్ వున్నా, వాటికి సంబంధించిన సమాచారం వున్నా క్రింది చిరునామాకు తెలుపగలరు. మీరిచ్చే మెటీరియల్ కాపీ చేసుకొని తిరిగి ఇస్తామని, ఖర్చులు భరించగలమని మనవి చేస్తున్నాం. మేము వెతుకుతున్న మెటీరియల్:

✪ బాపుగారు సినిమాలకు వేసుకున్న స్టోరీ బోర్డ్స్, స్కెచెస్ ✪ పోస్టరులు ✪ సిన్మా కార్టూనులు ✪ సిన్మా వర్కింగ్ స్టిల్స్ ✪ సిన్మా నవలలు ✪ మెమెంటోల ఫొటోలు ✪ సిన్మాకు సంబంధించిన వార్తా పత్రికల క్లిప్పింగ్స్ ✪ బాపుగారు / బాపుగారికి వ్రాసిన ఉత్తరాలు (సిన్మాకు సంబంధించినవి) ✪ సినీ ప్రముఖులపై బాపుగారు వేసిన బొమ్మలు ✪ బాపుగారి సిన్మాలకు సంబంధించినది ఏదైనా.

చిరునామా : బి. విజయవర్ధన్, Texas Instruments, Bagmane Tech Park, 66/3, Byrasandra, CV Raman Nagar, Bangalore - 560 093. Mobile : 9845875174 , e-mail: bvijay@gmail.com

## ఉత్తర రచన

"జడబిళ్ళ" – సిద్ధాబత్తుల సుభాషిణిగారి కథ, గతంలో, తలపుల తలపులు తెరుచుకున్నాయి. గతంలో అంటే పాతిక సంవత్సరాల క్రితం – వాలుజడ, జెడకుప్పెలు, పాపిటబిళ్ళ, సన్నమల్లెలు, శ్రావణమాసం, పట్టుచీర, రెపరెపలు, 'స్త్రీత్వం' ముమ్మూర్తులా, సుకుమారము, అనాటి వనిత! కాలం మారింది, వాతావరణంలో మార్పులు, కాలిని తగ్గ, మనస్సు, మారక, మారం చేస్తే బుచ్చిగించి, కాలానుగుణంగా మారకపోతే, ఒంటరి జీవితము, లేదా వృద్ధాశ్రమాలు, సుందరమ్మ, భర్త 'చిరకాల వాంఛ' జడబిళ్ళ, మార్గము, 'మంగళసూత్రాలు', సుందరమ్మ, 'స్వచ్ఛంద మరణం', అందరికీ, లభించని వరం, అది! ఛీత్కారాలతో, కంటగింపుల, ముసలివాసన, ఎవ్వరికో కాని దక్కని, అదృష్టం సుందమ్మది. అది చదివాక,



అటు, ఇటు కాని వయస్సు, మనస్సు, గత కాలపు 'గవాక్షి' లోంచి పరికిస్తే! 'గవాక్షి' అంటే తెలీని ఈ తరం, ఆ విలువలకు అర్థం తెలీదు. మనస్సు, హృదయం, స్పందించి 'సాహిత్యపు జిజ్ఞాస' నన్ను మరో లోకానికి తీసికెళ్ళిన 'రచన' సాహిత్య పరిమళ కుసుమాలు, అస్వాదించని వాళ్ళు ఇంటర్‌నెట్‌ల చాట్‌లు 'అస్నేహాలు', సాహిత్యపు సువాసన, ఈ రకం వాళ్ళకు కంపు కొడుతుందా!

*– కె. వసంతప్రకాష్ (కర్నూలు)*

'ప్రత్యేక రచన' శీర్షికన కవనశర్మగారి వ్యాసం 'నేటి కథ' బావుంది. అభినందనలు.

చరిత్రను గ్రంథస్థం చేసే ప్రయత్నం యొక్క ప్రాదాన్యతను తెలియజేయడంతో పాటుగా మంచి విశ్లేషణను అందజేసిన శర్మగారి ప్రయత్నం అభినందనీయం.

శ్రీ కవనశర్మగారు ఎందువల్లనో చాలామంది ఉత్తమ రచయితల గురించి ప్రస్తావించడం జరగలేదు. కె.యన్.వై. పతంజలి, నామిని, పురాణం, హర్నాద్, ఆదివిష్ణు, యర్రంశెట్టి శాయి, వంశీ – యింకా ఎందరో మహానుభావుల పేర్లు ఉదహరించుకోవలసిన అవసరం వుంది.

కవనశర్మగారి మంచి ప్రయత్నానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ...

*– వి.వి. సుబ్బరాజు (కాకినాడ)*

"జడబిళ్ల" కథ ఆద్యంతం బాగా నడిచింది. మధ్య తరగతి మానవునికి అతి చిన్న కోరికలు కూడా తీరడం ఎంత కష్టమో అతివివరంగా చెప్పారు రచయిత. ఆఖరికి ఆ కోరిక తీర్చిన విధానం చాలా సున్నితంగా కంటనీరు తెప్పించింది. కథలోని సుందరమ్మ పాత్ర చాలా ఉదాత్తంగా వుంది. తన భర్త కోరిక తీర్చడం కోసం మంగళసూత్రాలని మార్చి జడబిళ్ళ చేయించడం, అది తన భర్త ఫోటోకి చూపించటం చాలా అపురూపంగానూ, అరుదుగానూ వుంది. ముఖ్యంగా కథకి వేసిన బొమ్మ కూడా హృద్యంగా వుంది. సరే ఆ పని అవగానే సుందరమ్మగారు ఆ జడబిళ్లని మనుమరాలు మరాళి చారుజడకి అలంకరించటం యింకా అబ్బురపరచింది అందరినీ! రచయిత్రికి అభినందనలు.

*–కె. రమణమ్మ (విశాఖ)*

ఇద్దరు దివంగతుల గురించి ఉన్న 'రచన' యిపుడే చదివాను. సి.ఎస్.ఆర్. జగమెరిగిన మహానటుడు. ఎందరికో మామంచి స్నేహితుడు కె.వి.రావు.

30 యేళ్ళ క్రిందట తన 70వ పడిలో మద్రాసు రాజా అన్నామలై హాలులో 'కురుక్షేత్రం'లో శకునిగా తన మంత్రాంగం పున్నాగవరాళిలో ఒక పద్యం ద్వారా దుష్టచతుష్టయానికి వినిపించటం, పద్యం తరువాత రాగం పాములాడి 'మగుడి'లా పాడి ప్రక్కన పాత్రలనూ, ఎదటి ప్రేక్షకులనూ మంత్రముగ్ధులను చేయడం నాకు 'నిన్నటి' అనుభవం. "ఇరుగు పొరుగు"లో సి.ఎస్.ఆర్. నటన అద్వితీయం, అమోఘం, అపూర్వం, అనుకరణీయం.

ఇక కె.వి.రావు మూర్తీభవించిన స్నేహం. పాతవారి గురించి ఏ సందేహం వచ్చినా అతనికే మొదటి ఫోను. విసుగన్నది లేకుండా చెప్పేవాడు. దివికరిగిందతను కాదు. మా స్నేహోద్యానంలో ఒక పారిజాతం.

*– వి.ఎ.కె. రంగారావు (చెన్నయ్)*

❁

## ప్రచురణకు స్వీకరించిన కథలు

- **కల్మషం** – శారద
- **రాబందు** – సిహెచ్.వి. బృందావనరావు
- **పన్నాగం** – కె.వి. నాగేశ్వరరావు
- **పుణ్యఫలం** – బి. రాంబాబు
- **బొమ్మ** – శ్రీకాశ్యప
- **విద్య నిగూఢంబు విత్తము** – ఎ. సువర్ణ
- **పావురం** – గవన్నవరపు నరసింహమూర్తి
- **కాంచన మృగం** – చావా శివకోటి
- **ఫోటో స్టూడియో** – రుక్మిణి
- **ప్రకృతి** – జయంతి పాపారావు
- **నానీ** – విజయలక్ష్మి
- **అనుబంధాలు** – గొర్రెపాటి శ్రీను
- **మన్నిస్తావు కదూ!** – మోదుకూరి జతీంద్రశర్మ
- **శిక్ష** – బలభద్రపాత్రుని రమణి
- **చివరకు మిగిలేది?** – డా. తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం
- **ఏది పుణ్యం** – జి. ఎస్. లక్ష్మి
- **డాడీ! ఎందుకు చేశావ్ ఈ పని?** – ఎస్.ఎస్.వి.రమణరావు
- **తీరని కోరిక** – వి. రామలక్ష్మి
- **స్నేహం** – పి.ఎస్. నారాయణ
- **సత్తు బిళ్ళలు** – డా. ఎ. సుబ్బారావు
- **చిన్ని విక్రమార్కుడి కథ** – గంటి భానుమతి
- **మిధ్య** – ఆనందకృష్ణ

❁




# క్రికెట్ స్కోర్

> *"జీవితమే ఒక ఆట కావచ్చు. కానీ ఆట జీవితం కంటే ముఖ్యం కాకూడదు"*
> *– వసుంధర*

**బ్యాంక్** ఆఫ్ మనీ కలకత్తా బ్రాంచిలో ఉన్నట్టుండి టీవీ పని చెయ్యనని మొరాయించింది. వినీత్ బీపీ మరింత పెరిగింది. కనీసం ఇంటర్నెట్ కూడా కాదు పో అని మారాం చేస్తోంది. బ్యాంకు ఆధునికీకరణలో భాగంగా బ్యాంకులోకి అడుగు పెట్టిన తమ ఇంటర్నెట్‌కి కూడా ఉపగ్రహం కనెక్షనివ్వకుండా స్ట్రయిక్ చేసింది. మామూలు ఆటకే తను బెంబేలెత్తిపోయే రకం. అందులోనూ, ఇండియా, పాక్‌ల మధ్య జరిగే యుద్ధం. యుద్ధమంటే మామూలు యుద్ధమా! భీకర క్రికెట్ సంగ్రామం. అదీనూ, పాక్ నేల మీద జరుగుతోంది. ఇంతకీ క్రికెట్ స్కోరు తెలుసుకోవడం ఎలాగబ్బా అని కిందా మీదా పడుతున్నాడు – బ్యాంకు ఆఫీసర్ వినీత్.

మధ్యాహ్నం 12 గంటలు కావస్తోంది. సూర్యుడు ఈ సమయానికి నడినెత్తిన ఉండాల్సిందే. తన కోపతాపాన్ని ప్రదర్శించాల్సిందే. కానీ, తనకా దురదృష్టం పట్టలేదు. కష్టమర్లకి ఉత్తమ సేవలో భాగంగా బ్యాంకులోకి దక్షిణ పవనాల్లా అడుగు పెట్టిన ఎయిర్ కండీషన్ హాయి సూర్యుడి కోపాన్ని తెలియనివ్వడం లేదు. అయితే మాత్రం ఏం ప్రయోజనం? స్కోరు మిస్సవడం వల్ల వచ్చే బాధ మరింత భయంకరంగా ఉంది. ఇంజమామ్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. మన బౌలర్లని వాళ్ళు తుత్తునియలు చేస్తున్నారు. ముప్ఫై అయిదు ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి రెండొందల పాతిక పరుగులు చేశారు. ఇంకా పదిహేను ఓవర్లున్నాయి. ఖచ్చితంగా వారు మూడొందల యాభై దాకా చేస్తారు. ఇండియా మళ్ళీ ఓడిపోతుంది. ఛీ! షేమ్! ఇండియా గెలవాలి! ఇండియా ఓడిపోకూడదు.

అరగంట క్రితం మాటిది. ఇండియా ప్రస్తుతం ఎలా ఉందో ఏమో! వినీత్‌కి ఒకటే టెన్షన్!

'బాబూ నా లోను..' ఎదురుగా నిల్చొని అడుగుతున్న వృద్ధుడి కంఠం తన చిరాకుకి అగ్నిలో ఆజ్యం పోసినట్టుంది.

'అవతల ఇండియా ఏమవుతుందోనని నేను ఛస్తూ ఉంటే, మధ్యలో నీ గొడవేమిటి ముసలాడా!' టీవీ స్క్రీన్ వైపు నిరాశగా చూస్తూ అన్నాడు వినీత్.

'బుడో మానుష్‌కే అన్నొదిన్ ఆస్తే బొలున్‌నా! కీ జమ్‌లా సొకాల్ సొకాల్! (ముసలాడికి మరో రోజు రమ్మని చెప్పకూడదా! ఉదయానికే ఏమిటీ గోల)' కొలీగ్ ఛటర్జీ అంటున్నాడు.

'మా ఫిక్స్‌డ్ డిపోజిట్ మీదనే యివ్వండి బాబూ! పది రోజుల్నించి తిరుగుతున్నాం'

వినీత్‌కి ముసలాడి అమాయకత్వం మీద నవ్వాగడం లేదు.

'ఆఫీసు పనులంటే మాటలా తాతయ్యా! ఎన్నో రూల్సుంటాయి' అన్నాడు అకౌంట్‌ని అప్‌డేట్ చేస్తూ.

**కేశవ**

'బాబ్బాబూ! నాకు చాలా అవసరం' ముసలాడు ప్రాధేయపడ్డాడు.

మరలా నవ్వొచ్చింది ఆఫీసరుకి. 'అవసరం లేని వారెవరైనా బ్యాంకుకి వస్తారా! ఏదో ఒక అసవరం ఉండే కదా వస్తారు. క్రికెట్‌లో భారత గెలుపు మీకు అవసరం లేదా! ఆట రోజని తెలిసి కూడా, అదీనూ ఇండియా, పాక్ అని తెలిసి కూడా మరిలా క్యూ కట్టేస్తే, ఎలా తాతయ్యా! రైటర్స్ బిల్డింగ్‌లోనే మనుషులు కనిపించరు. తెలుసా!' అన్నాడు వినీత్ మౌస్‌ని చేతిలోకి తీసుకుంటూ.

'అసలు వీరికని లాభం లేదు. క్రికెట్ రోజు కూడా సెలవు డిక్లేర్ చెయ్యని ఈ ప్రభుత్వానికి తిట్టాలి. ఈసారి ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. క్రికెట్ రోజు ఏ పార్టీ సెలవు డిక్లేర్ చేస్తుందో ఆ పార్టీకే ఓటు వెయ్యాలి' అంటూ గొణుక్కున్నాడు ప్యూన్ అందించిన టీని సిప్ చేస్తూ. ఇంతలో ముందుకు చూశాడు. ముసలాడు కనిపించలేదు.

ముసలాడు వెడితే వెళ్ళాడు గానీ, స్కోర్ ఎంతవరకొచ్చిందో ఏమో! ఛటర్జీ పాపం గంట నించీ ఇంటర్నెట్‌కి కనెక్షనిస్తున్నాడు. పాపం! సైట్ తగిలితే కదా!

బ్యాంకులో ఎంచక్కా టీవీలూ, ఇంటర్నెట్ బ్యాంకు యూనియన్ పుణ్యమా అని ఉండగా మొబైల్ దేనికండీ అని తన అర్ధాంగి మొబైల్ పట్టుకొని అమ్మగారింటికి చెక్కేసింది.

స్కోరు విని గంటకన్నా ఎక్కువే అయింది. వాళ్ళ ఆట అయిపోయిందేమో! ఎన్ని చేశారో ఏమిటో! పాక్ మూడొందల యాభై అయినా చేసేస్తారనిపిస్తోంది. కరెక్ట్

స్కోర్ ఎక్కడ తెలుస్తుందబ్బా! ఈ కష్టమ ర్లొకటి - దేశభక్తి లేకుండా బ్యాంకులో తగలబడ్తున్నారు. తను బ్యాంకుకొచ్చి యిరుక్కున్నాడు. తన కొలీగ్ భట్టాచార్జీయే నయం. ఎంచక్కా హాపీగా సెలవు పెట్టేసి ఇంట్లో టీవీ ముందు స్టికాన్ అయి పోయాడు.

అవునూ తనకింత మొద్దుబుర్ర ఉండడ మేమిటి? భట్టాచార్జీకి ఫోన్ చేస్తే పోలా? స్కోరు యిట్టే తెలిసిపోతుంది.

రిసీవర్ తీశాడు.

'హల్లో మేడం! భట్టాచార్జీదానేయ్? (మేడం గారూ! భట్టాచార్జీగారు లేరా?)'

'ఏయిమాత్రో బెరోలో! (ఇప్పుడే బయటి కెళ్ళారు)' అట్నుంచి వినిపిస్తోంది.

'కొథాయ్? (ఎక్కడికి)'

'ఎకునీ ఆస్‌బే (ఇప్పుడే వస్తారు)'

'స్కోర్‌టా చాయ్ చేన్ దాదా! (స్కోరు కావాల్నండీ?)' చిరునవ్వుతో అడిగిందామె.

'......'

'పాక్ తీన్‌సో చొల్లీస్ కొరేచే పాచ్‌టా బికేట్ (పాక్ అయిదు వికెట్లకి మూడు వందల నలభై చేశారండీ) ఇంజమామ్ సెంచరీ కొరేచే (ఇంజమామ్ సెంచరీ చేశాడు)'

'థాంక్స్ మేడం' అంటూ ఫోన్ పెట్టే శాడు. మందిరాబేడీ పుణ్యమా అని లేడీస్‌కి కూడా చైతన్యం బాగా వచ్చేసినట్టుంది. ఏమిటి; మరీ యింత అన్యాయం జరిగి పోయింది. అంతా అయిపోయింది. యాభై ఓవర్లలో మూడొందల నలభై చెయ్యాలంటే మాటలా! అదీనూ, సెకండ్ బ్యాటింగ్ వరల్డ్ కప్ ఫైనలే గుర్తొస్తుంది. అసీస్ కొదమ సింహంలా ఆడితే ఇండియా చతికిల బడింది. ఈ రోజు కూడా అలానే ఉన్న ట్టుంది. కొంపతీసి మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిం దేమిటి? అదే జరిగితే, మన పరువు గంగపాలే అవుతుంది.

'సార్, మీకు ఫోన్' ప్యూన్ మాటలతో ఈ లోకంలోకి వచ్చాడు వినీత్. మేనేజర్ రూంలోకి నడిచాడు.



# స్మృతి

## కిడాంబి రఘునాథ్ గారిని గురించి నాల్గు మాటలు



ఎప్పుడూ ఏదో చేయాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తూ అందరూ తనవారే అనుకునే మనిషి రఘునాథ్.

"మనం ఏదైనా చేయాలనే పట్టుదల ఉంటే సాధించగలం" అనే ధీమా గల స్వభావం అతనిది. ఏ సమయంలో ఎవరికి, ఏ సహాయం కావాలన్నా ముందుకుఱికే రఘునాథ్ 59 సంవత్సరాలకే తన భార్య, కూతురు, అల్లుడు, మనవణ్ణి తీరని వేదనకు గురిచేసి ఇహలోకాన్ని వదిలిపెట్టారు (అక్టోబర్ 25, 2003).

రఘునాథ్ జూన్ 4, 1944లో వనపర్తి అనే చిన్న గ్రామంలో కిడాంబి నరసింహాచార్లు, అంబుజమ్మ గారలకు జన్మించి, హైదరాబాద్‌లో 1964లో ఎం.ఎస్‌సి ఫిజిక్స్ చేసి, కాన్పూర్ ఐఐటిలో మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎం.టెక్. పూర్తి చేశారు. అమెరికాలో పిహెచ్.డి. చేసి సోలార్ ఎనర్జీ ఫీల్డ్‌లో పనిచేసి, ఇండియాతో పాటు సుమారు నలభై దేశాలకు సోలార్ ఎనర్జీ ఎక్విప్‌మెంట్ సప్లై చేసి వ్యాపారం చేశారు.

తెలుగు భాషన్నా, సాహిత్యమన్నా విపరీతమైన మమకారం. 1984లో అమెరికాలో 'తెలుగుజ్యోతి' పత్రికకు లైఫ్‌టైమ్ ఎడిటర్‌గా నియమితులై పత్రికను సుమారుగా 20 సంవత్సరాలు ధారావాహికంగా నడిపారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాభివృద్ధి కొరకు ఎంతోపాటు పడి, వివిధ రంగాలలో నిష్ణాతులైన కళాకారులని ఇండియా నుండి పిలిపించి వారి కార్యక్రమాల్ని విజయవంతంగా ఏర్పాటుచేశారు.

హైదరాబాద్‌లో వెగేశ్న పద్మావతి హేండీకేప్డ్ సంస్థ యొక్క వ్యవస్థాపనకు ఎన్నో విధాలుగా కృషి చేసి, చేయూతనిచ్చిన దాత రఘునాథ్.

ఇంకా ఎన్నో చేయాలని ప్రణాళికలు వేసుకొని దైవమొక రకంగా తలచగా వెళ్ళిపోయిన ఆయన స్మృత్యర్థం 'రచన'లో జూన్, జులై, ఆగస్టు నెలల్లో ప్రచురింపబడే కథలకు పురస్కారం అందజేయాలనే ఈ చిన్న ఆలోచనను అమలులో పెట్టారు - ఆయన భార్య ప్రభ రఘునాథ్, కూతురు ఉష కిడాంబి, అల్లుడు శ్యాం పెరంగూర్.

---

'అన్నయ్యా! అమ్మకి సీరియస్‌గా ఉంది. కడుపులో నొప్పి విపరీతంగా ఉంది. వెంటనే రా అన్నయ్యా!'

'డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళకపోయావా?' చిరాకుగా అన్నాడు.

'ఆట ఉంది కదా! యిరుగు పొరుగు ఎవరూ బయటికి రావడమే లేదు.'

వినీత్‌కి బాధ, బాధతో పాటు చిరాకు ఎక్కువయింది. ఈ రోజే సమస్యలన్నీ చుట్టుముట్టాలా! మా అమ్మ ఎప్పుడూ యింతే. సమయానికి మందులు తీసుకోదు. సరిగ్గా, యిలాంటి రోజుల్లోనే బాంబు పేలుస్తుంది.

గత్యంతరం లేక మేనేజర్‌కి చెప్పి బయటికొచ్చాడు వినీత్.

సూర్యుడు పడమరకి పయనమై చాలా సేపయినట్టుంది. నాలుగయినా జనాలు బయట పల్చగా కూడా కనిపించడంలేదు. ఆట పుణ్యమా అని కలకత్తా నగరంలో కర్ఫ్యూ వేసినట్టుంది. బస్టాండు దగ్గర ఆగే బస్సులు చాలా తక్కువ. దగ్గరలో టీవీల దుకాణం ముందు జనాలు కనిపిస్తున్నారు.

'స్కోర్ కతో దాదా? (స్కోరెంత బాబా?)' చూస్తున్న కుర్రాడినడిగాడు.

'వంట్వంటీ ఫర్ నో లాస్' అవతలి జవాబు.

ఇంకా చాలా పోరాటం ఉంది. అవతలి వాళ్ళని తుక్కుతుక్కు చేసెయ్యాలి. ఇండియా అంటే ఏమిటో ఈ పాకిస్తానీలకు చూపించే తీరాలి. వెధవ బస్సులూ, టాక్సీలూ సరిగ్గా వస్తేనే కదా!

అతి కష్టం మీద టాక్సీ దొరికింది. డబుల్ రేటు మీద టాక్సీ ఎక్కి బాలీగంజ్ బయల్దేరాడు.

ఇంట్లో అమ్మ పరిస్థితి భయంకరంగా ఉంది. చెల్లెలి చేతగానితనం మీద చిరాకొచ్చింది వినీత్‌కి.

'ఎవరికైనా చెప్పి హాస్పిటల్‌కి తీసుకెళ్ళి ఉండాల్సింది' గదమాయించాడు.

'చెప్పాను కదా అన్నయ్యా! అందరూ టీవీల ముందూ, క్లబ్బులలోనూ ఉన్నారని'



అంది చెల్లెలు అమ్మను నిల్చోబెడుతూ.

'నిజమే' అనిపించింది వినీత్‌కి. 'ఆట రోజు కూడా కష్టాలు వస్తే మరి పరిస్థితి యిలాగే ఉంటుంది' అంటూ అమ్మను నిల్చోబెడుతున్నాడు.

'అమ్మ మరీనూ మందులు సరిగ్గా తినదు' అంటూ చెరో భుజం పట్టుకొని టాక్సీ మీద కూర్చోబెట్టారు. చెల్లెలుకి యింట్లోనే ఉంచేసి తనే టాక్సీ మీద బయల్దేరాడు.

టాక్సీ హాస్పిటల్ వైపు పరుగు తీస్తోంది.

'స్కోరు కతో దాదా!' (స్కోరెంతండీ!)'

'నహీ జాన్‌తా', టాక్సీవాడు పట్టించుకోనట్టు జవాబిచ్చాడు.

వెధవ జీకే... స్కోరు తెలీని భారతీయుడు కూడా ఉంటాడా! వీడేం మనిషి అని గొణుక్కున్నాడు వినీత్.

పీజీ హాస్పిటల్ ఎమర్జన్సీ వార్డులోకి ప్రవేశించాడు.

'మేడమ్ అమార్ మా సీరియస్ అచే. పేటే జంత్రొనా హొచ్చే (మేడం మా అమ్మకి సీరియస్‌గా ఉంది. కడుపునొప్పి వస్తోంది)' అన్నాడు స్టాఫ్‌తో.

'ప్రచుర్ ఏక్సిడెంట్ కేస్ రొయేచే. ఆజ్‌కే ఖేలా ఆచే తో ఒనేక్ స్టాఫ్ చుట్టీ నియేచే. సీట్ ఖుబీ కొం. మెడికల్ కాలేజే చెస్తా కొరూన్ (యాక్సిడెంట్ కేసులు చాలా ఉన్నాయి సార్. ఈ రోజు ఆట ఉందని చాలా మంది సెలవు పెట్టారు. సీట్లు లేవు. మెడికల్ కాలేజీలో ప్రయత్నించండి)'

చివరికి ఎలాగోలా కుస్తీలు పడి బెనర్జీ అనే స్టాఫ్‌ను తారసపడించుకోవడం, ఆయన తమ మేనేజర్‌కి దగ్గరివాడు కావడం సరిపోయింది. పది నిముషాల్లో ఆపరేషన్ చెయ్యాల్ట. అపెండిసైటిస్ ముదిరిపోయిందట. సాయంకాలం అయిదు కావస్తోంది. ఓటీలో ఎవరూ లేరట. ఉన్న ఆ కొద్దిమంది కూడా ఆట ఉందని ముందే బయల్దేరారట.

'ఇండియా గెలవడానికి యింకా ఏడు రన్‌లే బాకీ' – పక్కనే ఉన్న లిఫ్ట్‌మ్యాన్ చెబుతున్నాడు.

కానీ వినీత్‌కి ఆశ్చర్యం వేసింది మరో విషయంలో. ఎదురుగా ఓటీ బయట బ్యాంకులో తారసపడిన ముసలాడు నిల్చొని ఉన్నాడు. ఉండబట్టలేక వృద్ధుడికి అడిగేశాడు తను.

'మీ క్రికెట్ సరదాలు మీవే బాబూ! సమయానికి నా లోను దొరికి ఉంటే, మా మనవరాల్ని నేను దక్కించుకునేవాడ్ని' అంటూ టవల్ని కళ్ల దగ్గరకు తెచ్చుకున్నాడు, వస్తున్న దుఃఖాన్ని ఆపుకోవడానికి.

ఇంతలో ఓటీ నించి ఎవరో పిలుస్తున్నట్టె చూశాడు.

'బారో నంబొర్ రోగిర్ బాడీర్ లోగ్ కే? (12వ నంబరు పేషెంటు మనుషులెవరు?)'

'అమీ (నేనే), అంటూ) భయంతో చూస్తోన్నాడు.

'సారీ దాదా! ఆప్‌నార్, మా మారాగాచే! (మీ అమ్మ చనిపోయింది)'

'వ్హాట్!' అంటూ ముసలాడి చెయ్యి పట్టుకుని అలా కూర్చుండిపోయాడు.

ఇంతలో 'ఇండియా గెలిచింది' అంటూ కేకలు, కేరింతలూ, బాంబుల వర్షంతో కలకత్తా నగరం ప్రతిధ్వనించింది.

❋

## కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!

*ప్రతీనెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు. 1,116/-) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించడానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీపత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయడం వంటి నిబంధనలు మామూలే!*

*మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!*

*– సంపాదకుడు*

## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు **'కథాపీఠం పురస్కారం'** (రు. 1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరఫునగానీ, తమవారి తరఫునగానీ అందజేయవచ్చును. అందుకుగాను రు. 1300/- పంపవలసి ఉంటుంది.

-సం.



బాల
(1945-1959)
విహంగ వీక్షణ సంపుటి
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044



వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly



# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య) న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)






బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మమ్ములు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాజ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి






*1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)*

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**






